మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,జనవరి25 ప్రభాతవార్త:** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఓటరు దినోత్సవ అవగాహన ర్యాలీని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్‌కుమార్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కళాజాత బృందం డప్పు వాయిద్యాలతో, పాఠశాల, కళాశాల విద్యార్థుల నినాదాలతో కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన అవగాహన ర్యాలీ కలెక్టర్ బంగ్లా, ఆర్డీఓ కార్యాలయం, పాత బస్టాండ్ మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు చేరుకుంది. అనంతరం ఆ చౌరస్తాలో వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రామచంద్రనాయక్ మాట్లాడుతూ 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పడినందున ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులంతా తప్పనిసరిగా ఓటరుగా తమపేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును సమర్థులైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని కోరారు. ఎన్నికలలో అందరు తమ ఓటు హక్కును వినియోగించుకుని వందశాతం పోలింగ్ నమోదు చేయాలన్నారు. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువ ఓటర్లు తమకు తెలిసిన అర్హులైన వారిని కూడా ఓటరుగా నమోదు చేయించాలని చెప్పారు. చివరగా ఆర్డీఓ అందరితో జాతీయ ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శైలజా, డిప్యూటి సీఈఓ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డిపిఓ మురళి, డిపిఆర్ఓ రషీద్, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

## కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలకు మహర్ధశ..

**- నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం**

**- ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలకు మహర్ధశ చేకూరుతుందని ఎమ్మెల్యే ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి పేర్కొన్నారు. తెల్కపల్లి మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని గురువారం గ్రామ సర్పంచ్ లావణ్య మధుసూదన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దొరల పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని, రాష్ట్రంలో ప్రజల అవసరాలను తీర్చే ప్రభుత్వం కాంగ్రెస్ అని, సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశ పెట్టి గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. రాంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఎప్పుడు సహకరిస్తానని, గతంలో కూడా ఎవరు అడగకుండానే అన్ని విధాలుగా సొంత గ్రామంగా భావించి అభివృద్ధి చేశానని, ఇక ముందు కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కను నాటారు. గ్రామ పంచాయతీ భవనానికి విచ్చేసిన ఎమ్మెల్యేతో పాటు పలువురు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మధు, తెల్కపల్లి జెడ్పీటీసీ సుమిత్ర, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## ప్రజల అవసరాలకు తాత్కాలికంగా 3 ఆధార్ కేంద్రాలు...

**జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జనవరి25 ప్రభాతవార్త:** ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అసౌకర్యం కలుగకుండా జిల్లాలో తాత్కాలికంగా 3 ఆధార్ కేంద్రాలను నేటి నుంచి అందుబాటులోకి తెచ్చినట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ తహసీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న ఒక ఆధార్ కేంద్రం వద్ద అధికసంఖ్యలో ప్రజలు ఆధార్ అప్‌డేట్ కేవైసీ కోసం వస్తున్న రద్దీని దృష్టిలో ఉంచుకొని నాగర్‌కర్నూల్ ఎంపీడీఓ కార్యాలయం, బీజనపల్లి తహసీల్దార్ కార్యాలయం, తాడూర్ తహసీల్దార్ కార్యాలయాల్లో ఈ నెల 31వరకు తాత్కాలికంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. 31వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# బెల్ట్ తీయాల్సిందే..

**ఫిబ్రవరి 1 డెడ్‌లైన్**



- **తర్వాత ఎక్కడైనా కనిపిస్తే కఠిన చర్యలు**
- **జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాస్ వార్నింగ్**
- **సమాచారం ఇచ్చిన వారికి రూ.10వేల నజరానా**
- **బెల్టు దుకాణాలకు మందు విక్రయిస్తే వైన్ షాపుల లైసెన్స్ రద్దు ఆదేశం**

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త : బెల్టు షాపులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనున్నది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆదేశాలు జారీ చేయగా ఇటీవల జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈమేరకు ఎక్సైజ్ అధికారులతోపాటు ఎస్పీని కలిసి చర్యలు తీసుకోవాలని ఆదేశించడం సంచలనం రేపింది. ఈనెలాఖరుకు నియోజకవర్గంలోని అన్ని బెల్టు దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేయాలని లేనియెడల కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

**సమాచారం ఇస్తే రూ.10వేలు..**

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తనదైన మార్క్ పాలనకు మరోసారి నిరూపించారు. బెల్టు షాపుల నిర్వహణ ఫిబ్రవరి 1నుంచి సహించమని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నిర్వాహకులకు తేల్చిచెప్పారు. ఈనెలాఖరుకు వరకు సమయం ఉందని అప్పటివరకు లావాదేవీలు ఏమైనా చూసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 1నుంచి జడ్చర్ల నియోజకవర్గంలో ఎక్కడైనా అక్రమంగా మద్యం విక్రయాలు జరిపినా, ఏ గ్రామంలో అయినా బెల్టు దుకాణాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఒకవేళ ఏ గ్రామంలో అయినా జడ్చర్లలో అయినా గుట్టుచప్పుకు కాకుండా బెల్టు దుకాణాలు నడిపిస్తున్నట్లు సమాచారం తెలిస్తే ఆ సమాచారం తమకుకానీ పోలీసు అధికారులకు కానీ అందివ్వాలని సూచించారు. బెల్టు షాపుల గురించి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచనున్నారు. అయితే వివరాలు అందించిన వారికి రూ.10వేల నజరానా కూడా ప్రకటించనున్నారు.



ఎస్పితో సమావేశమైన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి

**గతంలో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు..**

గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఇష్టారీతిగా బెల్టు దుకాణాలు నడిపించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో తూగుతూ పట్టించుకోకపోవడంతో మద్యం ఏరులై పారింది. బెల్టు షాపు లేని ఊరు లేకుండేది అంటే అతిశయోక్తి కాదు. ఇదిలా ఉండగా చాలా వరకు గ్రామాల్లో టెండర్లు వేసి మరీ దుకాణాలను నడిపించడం గమనార్హం. జడ్చర్ల నియోజకవర్గంలో దాదాపు ప్రతి గ్రామానికి ఒకటికి మించి రెండు మూడు కూడా బెల్టు దుకాణాలు నడిపిస్తున్నట్లు సమాచారం ఉంది.

**పాలనపై 'అనిరుధ్‌రెడ్డి' మార్క్**

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి మొదటి నుంచి తనదైన శైలిలో పాలన కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి రోజు ఒక కొత్త నిర్ణయంతో ముందుకుసాగుతున్నారు. ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ పార్టీలో చేర్చుకోమంటూ తేల్చి చెప్పారు. అనంతరం ఇసుక మాఫియాపై చర్యలకు ఆదేశించిన సంగతి తెలిసిందే. అదే క్రమంలో తనకు ఎస్కార్ట్ వద్దు అంటూ మరో నిర్ణయం తీసుకొని అందరినీ ఆశ్చర్యపర్చారు. పోలీస్ సిబ్బంది కొరత ఉందని తనకు ఉపయోగించే ఎస్కార్ట్, సిబ్బందిని ప్రజల రక్షణకోసం ఉపయోగించాలంటూ నిర్ణయం తీసుకున్నారు. తాజా బెల్టు షాపులపై నిర్ణయం తీసుకోవడంతో మహిళలు జేజేలు పలుకుతున్నారు.



**మద్యం రహిత గ్రామాలే లక్ష్యం..**

మద్యం రహిత గ్రామాలుగా మార్చడమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నాం. నేను పాదయాత్ర చేపట్టినప్పుడు చాలా మంది మహిళలు బెల్టు దుకాణాలతో తమ కుటుంబాలు నాశనమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నా నియోజకర్గంలో ఒక్క బెల్టు దుకాణం ఉన్నా సహించను.

ఫిబ్రవరి 1నుంచి ఎక్కడైనా ఎవరైనా బెల్టు షాపు నడిపిస్తే కఠిన చర్యలు ఉంటాయి. సమాచారం ఇచ్చిన వారికి నా సొంతంగా రూ.10వేలు బహుమతి ఇస్తారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈ విషయంపై సీరియస్‌గా ఉన్నారు.

**- జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, ఎమ్మెల్యే, జడ్చర్ల**

# ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం..!

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 25 ప్రభాతవార్త :** ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు నూటికి నూరు శాతం ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ అన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడిచిన 14 సంవత్సరాల నుండి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున ఎన్నికల సంఘం తీసుకొస్తున్న మార్పులు, సంస్కరణలపై అవగాహన కల్పించడంతో పాటు, ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికలలో పాల్గొనడంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం రోజు రాష్ట్ర వ్యాప్తంగా బూత్ స్థాయినుండి రాష్ట్రస్థాయి వరకు ఓటుహక్కు, దాని ప్రాధాన్యత అంశాలపై వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. ఇందులో భాగంగానే మహబూబ్‌నగర్ జిల్లాలో సైతం అన్ని స్థాయిలలో రంగోలి పోటీలు నూతనంగా ఓటుహక్కు పొందిన యువతకు ఓటరు గుర్తిపు కార్డుల పంపిణీ, సీనియర్ సిటజన్లకు సన్మానం వంటి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. అంతేకాక పాఠశాలలు, కళాశాల స్థాయిలోని పిల్లలకు వ్యాసంచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి వారిలో ఓటరు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘం అనేక రకాల సంస్కరణలు తీసుకురావడం జరిగిందని, గతంలో సంవత్సరానికి ఒకసారి మాత్రమే 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటుహక్కు నమోదు చేసుకునే అవకాశం ఉండిందని, కానీ ఇప్పుడు అది సంవత్సరంలో నాలుగుసార్లు ఓటుహక్కు నమోదు చేసుకునే సంస్కరణలు తీసుకొచ్చిందని, ఇలాంటివి ఎన్నో మార్పులు వచ్చాయని అన్నారు. అంతేకాక 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరికి వెళ్లి ఓటువేసే విధంగా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో పౌరులందరూ ఎన్నికల్లో పాల్గొనడం చాలా ముఖ్యమని, ఓటర్లు ఎంత ఎక్కువ శాతం ఎన్నికల్లో పాల్గొంటే వ్యవస్థ అంత మార్పు వస్తుందని చెప్పారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో జిల్లాలో గ్రామీణ స్థాయిలో 82 శాతం ఉండగా, పట్టణ స్థాయిలో కేవలం 70 శాతం ఓటింగ్ శాతం పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్నికల్లో నూటికి నూరుశాతం ఓటుహక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు మాట్లాడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందం కార్యక్రమానికి హాజరైన వారికి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సీనియర్ సిటిజన్లను శాలువాతో సన్మానించారు. కొత్తగా ఓటుహక్కు పొందిన వారికి ఫొటో ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అంతేకాక పాఠశాల, కళాశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. డిఆర్ఓ కెవివి రవికుమార్, జిల్లా అధికారులు, పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు హాజరయ్యారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్

**ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**మహబూబ్‌నగర్ జిల్లా కల్టెక్టర్ జి.రవినాయక్**

**విద్యార్థులకు బహుమతులు అందజేత**



ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, అధికారులు

## జిల్లాలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలి..

**జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్య**

**గద్వాల ప్రతినిధి,జనవరి 25 ప్రభాతవార్త :** జిల్లాను అన్ని శాఖల సమన్వయంతో సమస్యలను పరిష్కరించి మరింత అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా జడ్పీ ఛైర్మన్ సరిత అన్నారు. గురువారం గద్వాల జిల్లా పరిషత్ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ సరిత, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం ఎన్నోపథకాలను ప్రవేశపెట్టారని,వాటిని ప్రజలకు చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందన్నారు. జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు ఇదే తరహాలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈసందర్భంగా వ్యవసాయం, ఉద్యానవనం, విద్య, విద్యుత్, మిషన్‌భగీరథ తాగునీరు తదితర శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాల ప్రగతిని సంబంధితశాఖల జిల్లాఅధికారులు సమావేశంలో వివరించారు. రాజోలి,ఉండవల్లి మండలాల్లో ఉన్న కరెంటు సమస్యలను పరిష్కరించాలని,కరెంటుకోతలు లేకుండా మిషన్ భగీరథద్వారా రెగ్యులర్‌గా నీళ్లందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రాజెక్టులలో నీళ్ల లేకపోవడం వల్ల యాసంగిలో పంట పొలాలకు నీళ్ల ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో ఐదు టీఎంసిల నీళ్లు ఉన్నాయని, తాగునీటి కోసమే రెండు టీఎంసిలకు పైగా నీటిని వాడుకోవలసి ఉంటుందని పిజెపి ఎస్‌ఈ శ్రీనివాస్‌రావు వివరించారు. ఇప్పటివరకు పదివేల క్వింటాలుకు పైగా పత్తిని కొనుగోలు చేయడం జరిగిందని మార్కెటింగ్ అధికారి పుష్ప తెలిపారు. అక్రమ మైనింగ్ జరగడం వల్ల జిల్లాకు రావలసిన సంపదను కోల్పోవాల్సి వస్తుందని, అదేవిధంగా మినరల్ ఫండ్ కూడా తగ్గుతుందని మైనింగ్ ఏడి తెలిపారు. ఈద్గా పనులపై రిపోర్టు ఇవ్వాలని పంచాయ తీరాజ్ ఎస్‌ఈని జడ్పీ ఛైర్‌పర్సన్ ఆదేశించారు. జిల్లాలో, గ్రామాల్లో, మండలాల్లో మంచి సేవలు అందించాలని ప్రజాసేవ లక్ష్యంగా పని చేయాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కాంతమ్మ, ఆయా మండల జడ్పీటిసిలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి...

**ప్రలోభాలకు తావు లేని ఎన్నికల నిర్వహణకు ప్రజాప్రతినిధులు,ఓటర్లు కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,జనవరి 25,ప్రభాతవార్త:** సమాజంలో కులం,వర్గం, ప్రాంతం,జాతి బేధాలు లేకుండా భారత రాజ్యాంగం ఓటు 18 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిందని అన్నారు. అంతే బాధ్యతతో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగ పరచుకుని నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐ.డి.ఒ.సి నుండి వనపర్తి పట్టణంలోని ప్రధాన కుడళ్ల గుండా జాతీయ పతాకాలు చేతబూని బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జిల్లా కలెక్టర్ స్వయంగా బైక్ నడుపుచు నాయకత్వం వహించారు. ఈ బైక్ ర్యాలీలో అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్, ఇందిరా పార్క్,రాజీవ్ చౌక్ మీదుగా చౌక్ మీదుగా సాగి.. తిరిగి కలెక్టర్ కార్యాలయంకు చేరుకుంది. అనంతరం కలెక్టరేట్‌లో ఎన్నికల స్వీప్ యాక్టివిటీపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ ఓటు హక్కు వినియోగించుకొని బలమైన సమాజ నిర్మాణం లో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రలోభాలకు గురిచేయకుండా ఇటు ప్రజా ప్రతినిధులు,అటు ప్రజలు ప్రలోభాలకు ఆశ పడకుండా నైతికత తో ఓటు వేసే విధంగా కృషి చేయాలని సూచించారు. వనపర్తి జిల్లాలో ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు అందరూ బాగా అభినందనీయమన్నారు. అధికారులు,సిబ్బంది ప్రతి ఒకరి శ్రమ వల్లే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించగలిగామని అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో మీడియా పాత్ర సైతం చాలా ప్రశంసనీయమైనదని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో సైతం ఫేక్ వార్తల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ఏదైనా తప్పుడు వార్త వస్తే వెంటనే ఖండించాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఓటరు అవగాహన ఫోరమ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నథింగ్ లైక్ ఓటింగ్.ఐ వోట్ ఫర్ ష్యూర్ అనేది ఈ సారి ఎన్నికల థీమ్ గా చదివి వినిపించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ తిరుపతి రావు జాతీయ ఓటరు దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రధానంగా 4 అంశాల అమలుకు జాతీయ ఓటరు దినోత్సవం జనవరి,25 2011 న మొదటిసారి ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం,ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవడం,చనిపోయిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి ఓటును తొలగించడం,ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిజాయితీగా ఓటు వేసేవిధంగా ఓటర్లకు అవగాహన కల్పించేందుకు జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం 18 ఏళ్లు నిండిన కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారికి, సీనియర్ సిటీజన్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్,పాటలు,వ్యాసరచన తదితర పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి కలెక్టర్ అదనపు కలెక్టర్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు.





అధికారులతో కలిసి ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్



అధికారులతో కలిసి బైక్ ర్యాలీ లో పాల్గొన్న కలెక్టర్

## యువతతోనే మార్పుసాధ్యం..!

**మోడీ హయాంలోనే పేదలకు అభివృద్ధి సంక్షేమం**

**నాకు నా ఫ్యామిలీకి ఓ చరిత్ర ఉంది.. వంశీది దిగజారుడు రాజకీయం**

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 25 ప్రభాతవార్త:** యువతతోనే మార్పు సాధ్యమని, గత 10 ఏళ్లలో దేశంలో జరిగిన అభివృద్ధిని పేదలకు పొందిన సంక్షేమ పథకాలను యువత గమనించాలని,అభివృద్ధిలో పదోస్థానంలో ఉన్న దేశం నేడు ఐదోస్థానానికి చేరిందని,మోడీ ప్రధానికావడంతోనే సాధ్యపడిందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం,జడ్చర్లలో నూతన ఓటరుదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ మీటింగ్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోడీ హయాంలో 370 ఆర్టికల్ రద్దు, కరోనా కాలంలో దేశానికి, ప్రపంచానికే వ్యాక్సిన్ అందించడం, మొన్న 500 ఏళ్లనాటి రామాలయ నిర్మాణ కలను సాకారం చేసిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.

**సంస్కారహీనుడు వంశీ..** వంశీచంద్‌రెడ్డి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే రకమని, తనపై చేసిన ఆరోపణలు అతని సంస్కారహీనతకు నిదర్శనమని - మిగతా4లో..



మీడియ సమావేశంలో మాట్లాడుతున్న డికె అరుణ

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమైనది:ఆర్డీఓ రాంరెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి25 ప్రభాతవార్త:** ఓటు వజ్రాయుధమని నాగర్‌కర్నూల్ ఆర్డీఓ రాంరెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర మైదానం నుంచి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడలి నుంచి శ్రీపురం చౌరస్తా మీదుగా పాత కలెక్టర్ వరకు ర్యాలీ కొనసాగించారు.



ఈసందర్భంగా పాత కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్డీఓ ప్రసంగించారు. 25 జనవరి 1950న భారత ఎన్నికల సంఘంను స్థాపించడం జరిగిందని తెలిపారు. మన దేశంలో 96 కోట్లకు పైగా ఓటర్లు ఉన్నారని, 12 లక్షలకు పైగా పోలింగ్ బూత్‌లు ఉన్నాయని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమైందని తెలిపారు.భారత ఎన్నికల సం ఘం ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించినప్పుడు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు కృషి చేస్తుందన్నారు. జాతీయ ఓటర్ల దినోత్స వం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ఆర్డీఓ రాంరెడ్డి విద్యార్థులకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, డీపీఓ కృష్ణ, ఇటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## కౌకుంట్లలో ఘనంగా శివమాలధారణ..

**-అర్చకుడు మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో పూజలు**

**దేవరకద్ర, జనవరి 25 ప్రభాతవార్త:** దేవరకద్ర, కౌకుంట్ల మండలాల్లోని దాదాపు 5 గ్రామాలకు చెందిన శివస్వాములు గురువారం శివమాలధారణ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌకుంట్ల శ్రీశైల భ్రమరాంభిక మల్లికార్జునస్వామి దేవాలయంలో కౌకుంట్ల, పుట్టపల్లి, గోపన్‌పల్లి, ఇప్రంపల్లి, రాజోళి గ్రామాలలో దాదాను 100 మంది శివ



మాలధారణ ధరించారు.అర్చకుడు మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో శివస్వాములు మాలలు ధరించారు.ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని ఆయా గ్రామస్థులు ఘనంగా నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఓటర్ దినోత్సవం..

**కల్వకుర్తి, జనవరి25, ప్రభాతవార్త:** కల్వకుర్తి తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ నమోదు దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసీల్దార్, డీటీ, బీఎల్ఓలతో కలిసి ఆర్డీఓ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీనివాసులుమాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేయించుకోవాలన్నారు. పిల్లలు, తమ తల్లి



దండ్రులకు, బంధువులకు, స్నేహితులకు ఓటు ప్రాధా న్యత గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడ ఓటింగ్‌పైనే ఆధారప డి ఉంటుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కు ను దుర్వినియోగపర్చకుండా విలువైన ఓటు హక్కుతో తమ ప్రభుత్వాలను ఎన్నుకొని గ్రామాలా భివృద్ధి కోసం పాటు పడాలని ఆయన సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువ కులు విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం:తహసిల్దార్ ఉమ

**లింగాల, జనవరి25 ప్రభాతవార్త :** ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఓటే వజ్రాయు ధమని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ఉమ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులతో కలసి పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. బ స్టాండ్ ఆవరణలో మానవహారాలు చేపట్టి ఓటరు నమోదు ఓటుహక్కుపై అవగాహ న కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఉమ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైనదని అన్నారు. ప్రతి ఓటరూ తన ఓటుహక్కు విలువ తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ గీతాంజలి, డిప్యూటి తహసిల్దార్ పట్టాభి, గిర్దావర్ సీతారాంనాయక్, అనిల్, సీనియర్ అసిస్టెంట్ తిరుపతమ్మ, ప్రధానోపాధ్యాయులు శేఖర్, వెంకట్‌రాజు, పిడి స్వరూప, సతీష్, అంగన్‌వాడి కార్యకర్తలు, సమాఖ్య సిబ్బంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ చాటిన బాలికను అభినందించిన కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త :** జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో తెలంగాణ జట్టు తరపున ద్వితీయ బహుమతి (వెండి పతకం) సాధించిన మక్తల్ ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహానికి చెందిన విద్యార్థిని శివమ్మను గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గల కలెక్టర్ చాంబర్‌లో శివమ్మను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించి సన్మానించారు. భవిష్యత్తులో



మరిన్ని బహుములు సాధించాలని సూచించారు. ముందు ముందు జరిగే షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొనేందుకు తనవంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా క్రీడాకారిణి శివమ్మకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని కన్యాకుమారి, వసతి గృహ సంక్షేమ అధికారిని అనిత పాల్గొన్నారు.

## ఘనంగా మాటమారయ్య మహాస్వామి జయంతి వేడుకలు..

**మక్తల్, జనవరి 25 ప్రభాతవార్త :** గురువారం మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నీలగిరి సాలిమఠం ప్రచార సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. జయంతి వేడుకల్లో మాటమారయ్య మహాస్వామి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తుల పండగ పేరుతో అన్నదాన



కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నీలగిరి సాలిమఠం ప్రచార సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాళంపల్లి అనిల్ మాట్లాడుతూ సమా జంలో భక్తిభావాన్ని పెంపొందించడం స నాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించడమే శ్రీ నీలగిరి సాలి మఠం ప్రచార సేవా సమితి లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో నీలగిరి సాలిమఠం ప్రచార సేవా సమితి సభ్యులు అశోక్‌గౌడ్, గరుస్వామి, బి.రామలింగప్ప, బి. శ్రీనివాసులు, అమరచింత మండ ల అధ్యక్షుడు కమలాకర్‌గౌడ్, సురేందర్‌గౌడ్, వాకిటి రమేష్, శివారెడ్డి, విజయ్‌గౌడ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం..

**ప్రతి ఒక్కరు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి**

**జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీ**

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం అని, అర్హులైన ప్రతిఒక్కరు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని మక్తల్ తహ సిల్దార్ సువర్ణరాజ్, డిప్యూటి తహసిల్దార్ పుష్పలత అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని తహసిల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకుని సరైన నాయకులను ఎన్నుకోవాలని



సూచించారు. ఓటు హక్కుతోనే బంగారు భవిత అన్నారు. అనంతరం అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై పర్వతాలు, జిహెచ్‌ఎం అనిల్‌గౌడ్, పీఈటి పరంజ్యోతి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంబదాస్‌రావు, సిబ్బంది నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో వైభవంగా కళ్యాణమహోత్సవం..

**- సాంప్రదాయరీతిలో అమ్మవారి తలంబ్రాల ఘట్టం**

**- అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి దంపతులు**

**- భక్తిపారవశ్యంతో పులకించిన భక్తులు**







అలంకరణలో అమ్మవారు,స్వామివారు, అమ్మవారి మంగళసూత్రాన్ని చూయిస్తున్న చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, హాజరైన భక్తులు

**దేవరకద్ర, జనవరి25 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం స్వామి వారి కళ్యాణమహో త్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ప్రతి పౌర్ణమి రోజు స్వామి వారి కళ్యాణమహోత్సవాని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండులా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండపం స్వామి వారిని పల్లకిలో తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుల వేధమంత్రాల మధ్య అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఈ కళ్యాణ ధారణ తిలకించి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. భక్తుల హరినామశ్చరణతో కళ్యాణమహోత్సవం జరిగే ప్రాంతం మారు మోగింది.అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతుల తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామిదంపతులు..**

మన్యంకొండలో కళ్యాణమహోత్సవం సందర్భంగా స్వామి దంపతులు దేవస్థానం ఆవరణలో ఊరేగుతూ అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామిదంపతులను అలంకరించారు.ఆకార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జెండా పండుగకు సర్వం సిద్ధం...

**ముస్తాబు అయిన పాలిటెక్నిక్ కళాశాల మైదానం**

**ఉత్తమ అధికారులకు అవార్డుల పంపిణి**

**నేడు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 25, ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంను అధికారులు సిద్ధం చేశారు. వేడుకలను తిలకించడానికి జిల్లా కేంద్రంలోని ప్రజలతో పాటు నలుమూలల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు. వేదికకు కుడి, ఎడమ వైపున గ్యాలరీలను ఏర్పాటు చేసి అందులో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు , వివిధ రాజకీయ పార్టిల నాయకులు, ప్రెస్ గ్యాలరీతో పాటు ప్రజలు తిలకించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు.

**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాల వివరాలు ....**

జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించే గణతంద్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా . ఉదయం 8.55 గంటలకు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆగమనం, ఉదయం 8.58 గంటలకు కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ఆగమనం, ఉదయం 9 గంటలకు కలెక్టర్ వందన స్వీకారం, జాతీయ పతాకావిష్కరణ , ఉదయం 9.05 గంటలకు సాంప్రదాయ సిద్ధ



ముస్తాబు అయిన పాలిటెక్నిక్ కళాశాల మైదానం

పోలీసు కవాతు, ఉదయం 9.15 గంటలకు కలెక్టర్ సందేశం, ఉదయం 9.30 గంటలకు స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం, ఉదయం 9.40 గంటలకు విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు, ఉదయం 10.15 గంటలకు ప్రశంసాపత్రముల ప్రధానం, ఉదయం 10.30



పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు

గంటలకు వివిధ పథకముల క్రింద లబ్దిదారులకు ఆస్తుల పంపిణి , ఉదయం 10.40 గంటలకు స్టాల్స్ సందర్శన మరియు ముగింపు , సాయంత్రం 5 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల ప్రాంగణము నందు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా అధికారులు సర్వం సిద్ధం చేశారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో ప్రధానమైంది...

**-18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి..-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఓటరుదే కీలక పాత్ర అని, దేశాభివృద్ధికి సుపరిపాలన అందించే మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఓటర్లకు ఉందని నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. భారత ఎన్నికల వ్యవస్థాపక దినోత్సవం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం నాగర్‌కర్నూల్ ఐడీఓసీ ప్రజావాణి మీటింగ్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై అధికారులు సిబ్బందితో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. భారత ఎన్నికల సంఘం రూపొందించిన మై భారత్ హోమ్ పాటను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు పేరున ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని, ప్రతి యేడాది ఓటరు జాబితా సవరణ ఉంటుందని, 18 ఏళ్లు నిండిన వారు తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. కళాశాలలో చ





సమావేశంలో మాట్లాడుతున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

దువుతున్న 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించి ఓటర్ నమోదు చేయించాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటుకున్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. అంతకు ముందు నాగర్‌కర్నూల్ ఆర్డీఓ రాంరెడ్డి ఆధ్వర్యంలో క్రీడా మైదానం నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వరకు ఓటరు చైతన్య అవగాహనపై విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాంరెడ్డి, డీఆర్డీఓ నర్సింగ్‌రావు, అధికారులు కృష్ణ, లక్ష్మప్ప, చంద్రశేఖర్, జాకీర్ అలీ, రఘు తదితరులు ఉన్నారు.

## కులమతాలకతీతంగా మహబూబ్‌సుభాని దర్గా ఉత్సవాలు..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 25, ప్రభాతవార్త:** కులమతాల కతీతంగా మహబూబ్ సుభాని దర్గా ఉత్సవాలు నిలుస్తాయని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. మంతటి గ్రామంలో జెడ్పీ చైర్మన్ శాంతకుమారితో కలిసి మాజీ ఎమ్మెల్యే మర్రి జనా ర్ధన్‌రెడ్డి పర్యటించి దర్గా వద్ద ప్రత్యేక ఫాతిహా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.



## స్విట్స్‌లో ఘనంగా ఓటరు దినోత్సవం..

**దేవరకద్ర, జనవరి 25 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చౌదర్‌పల్లి స్విట్స్ ఇంజనీర్ కళాశాలలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని సెమినార్ హాల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విధ్యార్థులు గ్రూప్ డిస్కర్షన్‌లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆహుతులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ కాసోజు సుధాకర్, ప్రిన్స్‌పాల్ సుధాకర్, కన్వీనర్ శ్వేత, కాళాశాల అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి, కార్యదర్శి బాలీశ్వర్, కోశాదికారి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు ఆయా విభాగాల అధిపతులు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన బాలికలకు కలెక్టర్ ప్రశంస

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, సబ్ నేషనల్ ఛాంపియన్‌షిప్, సబ్ జూనియర్ నేషనల్ ప్రతిభ చాటిన నారాయణపేట, ధన్వాడ, మరికల్‌కు చెందిన బాలికలను నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం అభినందించారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవల జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ నేషనల్ కబడ్డి పోటీలో ప్రతిభ చాటిన అక్షయ, నెట్ బాల్ పోటీలో ప్రతిభ చాటిన కావ్య, రెజ్లింగ్‌లో ప్రతిభన చాటిన నాగలక్ష్మిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ జిల్లాకు చెందిన బాలికలు ప్రతిభ చాటడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ ఇలాగే అన్ని రంగాల్లో రాణించి జన్మనిచ్చిన



బాలికలను ప్రశంసిస్తున్న కలెక్టర్

తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, జిల్లాకు మంచిపేరు తీసుకురావా లని బాలికలకు సూచించారు. కార్యక్రమంలో డిబ్ల్యుఓ వేణుగోపాల్, కోఆర్డినేటర్ నర్సింహులు, డివైఎస్ఓ వెంకటేష్, వ్యాయా మ ఉపాధ్యాయులు చెన్నారం వెంకటప్ప, స్వప్న, కోచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లక్ష్మీపల్లి మాజీ సర్పంచ్ ఉదారత..

**-పాఠశాలకు మైక్‌సెట్ అందజేత**

**దేవరకద్ర, జనవరి 25 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి మాజీ సర్పంచ్ ఆత్మకూరి రాందేవ్ రెడ్డి ఉదారతను చాటుకొన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలకు భారత గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరిం చుకొని దాదాపు రూ.20వేల విలువచేసే మైక్‌సెట్‌ను ఆయన తన భార్య అనుసూయమ్మతో కలసి పాఠశాలకు వచ్చి అందజేశారు. దీంతో మాజీ సర్పంచ్ రాందేవ్‌రెడ్డిని గ్రామస్థులు అభినందించారు. మాజీ సర్పంచ్ రాందేవ్‌రెడ్డి దంపతులను పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, కల్పన, విధ్యాకమిటీ చైర్మెన్ జంగం చిన్న కాశన్న, మార్కెట్ మాజీ కమిటీ సభ్యుడు మన్యంకొండ, పంచాయతీ కార్యదర్శి వెంకట్రాములు, విధ్యావాలంటీర్ కొండన్న, అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీ, పాండమ్మ తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ స్థానాన్ని బిసిలకు కేటాయించాలి..

**ఎబిడిఎస్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాసులు**

**మిడ్జిల్, జనవరి25 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలో బిసి నాయకులు కాంచనపల్లి చెన్నయ్య పల్లె శ్రీనివాసులు కానుగ శ్రీనివాసులతో కలిసి గురువారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అచలభారత దోభీ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాసులు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాన్ని బిసిలకు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకోవడం తప్ప బిసిలకు ఎలాంటి రాజకీయ స్వేచ్ఛను ఇవ్వలేదని ఆరోపించారు. 13సార్లు పార్లమెంట్ ఎన్నికలు జరగడం జరుగుతున్న కేవలం మూడుసార్లు మాత్రమే బిసిలకు ఇవ్వడం జరిగిందని దేశ జనాభాలో రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బిసిలు చట్ట సభల్లోను మాకు రిజర్వేషన్ లేకపోవడం



మాట్లాడుతున్న ఎబిడిఎస్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాసులు

రాజకీయ ప్రలోభాలకు వలసగా వాడుకుని బిసిలను అణిచివేస్తు న్నారన్నారు. అందుకే బిసిలం ఏకతాటిపైకి వచ్చి మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాన్ని బిసిలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ స్థానాన్ని బిసిలకు కేటాయించే వరకు పోరాటం ఉధృతం చేస్తామని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చెన్నయ్యబాబు, పల శ్రీనివాసులు, కానుగుల శ్రీను పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు చాలా విలువైనది..

**జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ.. ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు**

**గద్వాల ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో పవిత్రమైనది, ఎంతో విలువైనది ఓటుహక్కని ప్రజాస్వామ్యం సజావుగా సాగాలంటే ప్రతి ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు వయస్సు పూర్తి అయిన యువతీ యువకులు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా నుండి పాత బస్టాండ్, రాజీవ్ చౌక్ వరకు 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన ర్యాలీని అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ జెండి ఊపి ప్రారంభించారు. సమావేశంలో జిల్లా అదను కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, ఆర్‌డిఓ చంద్రకళ, స్పోర్ట్స్ అధికారి బిఎస్ ఆనంద్, డిపిఆర్ఓ చెన్నమ్మ, మున్సిపల్ కమిషనర్ నరసింహ, హృదయరాజు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఓటుహక్కుపై అధికారులతో ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## నూతన బూత్ యూత్ కమిటీల ఏర్పాటు..

**అడ్డాకుల, జనవరి 25 ప్రభాతవార్త :** అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామంలో నూతనంగా బూత్ యూత్ కమిటీలు గురు వారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి యూత్ అధ్యక్షులు శరత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బూత్ యూత్ కమిటీ లను ఏర్పాటు చేయడం జరిగింది. 55వ బూత్ యూత్ అధ్యక్షు లు వి. రామకృష్ణ 56వ బూత్ యూత్ అధ్యక్షులు వి. రాజేశ్వర్‌రెడ్డి, 57వ బూత్ యూత్ అధ్యక్షులు కావలి ప్రశాంత్‌కుమార్, 58వ బూత్ యూత్ అధ్యక్షులు బి. నరేష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కృష్ణయ్య, సీనియర్ నాయకులు హేమవర్ధన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, దోమ రంజిత్, రాజేశ్వర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రవాణా కార్మికులను ఆదుకోవాలి


కార్మికులతో మాట్లాడుతున్న నిక్సన్

**కొత్తకోట,జనవరి 25,ప్రభాతవార్త:** కొత్తకోట రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళలకు ఫ్రీ బస్ ద్వారా ఆటో డ్రైవర్లకు తీవ్ర నష్టం పోతున్నారని ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సర్ కోరారు.గురువారం కొత్తకోట ఆర్టీసీ బస్టాండ్ ముందర ఆటో డ్రైవర్లు కార్మికులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ ఫిట్నెస్ ప్రభుత్వం భరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఐవి యాక్టు 2019 చట్టం తెలంగాణలో రాష్ట్రంలో సవరణ అమలు చేయాలి ప్రమాద బీమా కింద ఐదు లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షలు ఉచిత వైద్యం రవాణా రంగాకార్మికులకు వర్తింపచేయాలనిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జె.చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు బి.ప్రతాప్,కోశాధికారి జే.అంజి, వెంకటేశ్,శాలి,ఎస్.వెంకటేషు,ఆనందు,శేఖర్ గౌడ్,రాము,ఎండి ఆఫీస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు సామాన్యుడి చేతిలో వజ్రాయుధం


ఓటరు చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న చైర్ పర్సన్ కరుణశ్రీ

**పెబ్బేరు,జనవరి 25,ప్రభాతవార్త:** ఓటు హక్కును ప్రతి పౌరుడు భాద్యతగా వినియోగించుకొని,భవిష్యత్ తరాలకు బాటలు వేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ అన్నారు.గురువారం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు,సామాన్యుడి చేతిలో వజ్రాయుధమన్నారు.అలాంటి అమూల్యమైన ఓటునుప్రతి ఒక్కరూబాధ్యతగా వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్కర్రెస్వామి,కమిషనర్ అదిశేషు,కౌన్సిలర్ఎల్లా రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న ఆశ వర్కర్ల దేశవ్యాప్త సమ్మె



**వనపర్తి టౌన్,జనవరి 25,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా అధ్యక్షులు ఏ బుచ్చమ్మ అధ్యక్షతన సిఐటి వనపర్తి జిల్లా కార్యాలయంలో జనవరి 25న నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి 16న ఆశ వర్కర్ల దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తుంటారని కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా స్కీములన్నింటినీ ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తుందని ప్రజా అవసరాలకు ఉపయోగపడే స్కీములను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందని ఆశా స్కీమ్ కూడా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.కరోనాకాలంలో ప్రాణాలకు తెగించి ఆశ వర్కర్లు పనిచేశారని వారికి కనీస వేతనాలు పెంచకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని పిఎఫ్ ఈఎస్ఐ లాంటి ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని స్కీములకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్ కేటాయించి బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పై సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయాలని ఆశ వర్కర్లకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మండలన రాజు సిఐటిచయు జిల్లా ఉపాధ్యాక్షులు బొబ్బిలి నిక్సన్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత ఆశ వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు భాగ్య శ్యామలశాంతమ్మ పార్వతిసుజాత మంజుల రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నోజన్మల పుణ్యఫలమే మానవజీవితం

**-టీటీడీ ఉమ్మడి జిల్లా అధికారి డాక్టర్ ఉత్తరపల్లి రామాచారి**


హజిలాపూర్‌లో వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

**దేవరకద్ర,జనవరి25 ప్రభాతవార్త:** ఎన్నోజన్మల పుణ్యఫలమే మానవ జీవతమని టీటీడీ కార్యక్రమ ఉమ్మడి జిల్లా అధికారి డాక్టర్ ఉత్తరపల్లి రామాచారి అన్నారు.దేవరకద్ర మండలం హజిలాపూర్‌లో గురువారం పౌర్ణమిని పురస్కరించుకొని గ్రామస్థులు సామూహిక సత్యనారాయణస్వామి వ్రత పూజ వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉత్తరపల్లి రామాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.పవిత్రమైన మానవ జీవితాన్ని సార్థకత చేకూర్చుకోవాలంటే భగవత్ సంకల్పంతో జీవించాలన్నారు. మాతృ, సోదర బందం,బంధుప్రీతి ఉండాలన్నారు.అప్పుడే మానవ అనుబందాలు కలకాలం కొనసాగుతాయన్నారు.సనాతన ధర్మాన్ని కాపాడుతూ లోక కళ్యాణ కార్యక్రమాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు.గ్రామ సుభిక్షం కోసం, అందరి శ్రేయస్సు కోసం ఇలాంటి పూజా కార్యక్రమాలను నిర్వహించెకోవడం చాలా మంచిదన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థుల కోరిక మేరకు స్థానిక ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి టీటీడీ తరపున సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుచ్చారెడ్డి,అలయ అర్చకుడు లక్ష్మీనారాయణ,అంజనేయస్వామి భజన మండలి సభ్యులు, గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవడం మనందరి బాధ్యత

**వెల్దండ, జనవరి25 ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును వినియోగించుకోవడం మనందరి బాధ్యత అని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి ఓటు హక్కు బాధ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు విజయలక్ష్మి, శివప్రసాద్, తిరుపతయ్య, రమేష్, హుస్సేన్ తదితరులు ఉన్నారు.




# టీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే అభివృద్ధి జరిగింది

**● జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి**


పాలెంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్

**కొత్తకోట,జనవరి 25,ప్రభాతవార్త:** టీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో దోపిడీ తప్ప అభివృద్ధికి ఆస్కారం ఉండదని జిల్లా పరిషత్ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి అన్నారు.గురువారం కొత్తకోట మండలం పాలెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి ముఖ్యాతిథిలుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి ఏ గ్రామానికి వెళ్లిన కనిపిస్తుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీ భవనాలకు నిధులు మంజూరు అయ్యాయని అట్టి పనులను సర్పంచ్ చాపల రాధమ్మ పూర్తి చేసి ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్,ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్,సి డి సి చైర్మన్ చెన్నకేశవ రెడ్డి,వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు,సింగిల్ విండో అధ్యక్షులు వాసుదేవారెడ్డి,ఎంపిటిసి నరసన్న,సర్పంచ్ ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ సంజీవులు,నాయకులు అయ్యన్న, కృష్ణయ్యగౌడ్ శ్యామ్, నెహ్రూ,మహిళా సంఘాలు,వార్డు మెంబర్లు,మండల నాయకులు,గ్రామ నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ శకట ప్రదర్శన కార్యక్రమానికి డప్పు కళాకారిని ఎన్నిక


రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్‌లో తెలంగాణ శకట ప్రదర్శన కార్యక్రమానికి న్నికైన వీపనగండ్ల మండల డప్పు కళాకారిని బొరెల్లి జ్యోతి

**వీపనగండ్ల,జనవరి 25,ప్రభాతవార్త:** రిపబ్లిక్ డే సెలబ్రేషన్ లో తెలంగాణ శకట పర్స ర కార్యక్రమ మునకు వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం తూముకుంట గ్రామానికి చెందిన డప్పు కళాకారుని బోరెల్లి జ్యోతి ఎంపికైనట్లు ఢిల్లీలోని రక్షణ శాఖ అధికారులు వెల్లడించినట్లు తెలిసింది నేడు జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల శకటాలు సిద్ధమవు తున్నాయి.రిపబ్లిక్ పరేడ్‌లో పాల్గొనేందుకు ఢిల్లీలోని రక్షణ శాఖకు చెందిన అధికారులు రంగశాల మైదా నంలో తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి.ఈ శకటాలను రక్షణ శాఖ మీడియాకు ప్రదర్శించింది.ఈ ఏడాది 16 రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలు,కేంద్ర ప్రభుత్వ పలు శాఖల శకటాల ప్రదర్శనకు ఎంపికై నట్టు రక్షణ అధికారులు వెల్లడించారు.ఇదే సందర్భంలో వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం, తూముకుంట గ్రామానికి చెందిన బోరెల్లి జ్యోతి చిన్నతనం నుంచి తన తల్లిదండ్రులు కిష్టమ్మ కాశన్నల ఆశీర్వాదంతో వారసత్వంగా కళను బతికిస్తూ వస్తుంది.పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ లో జానపద ఎంఎ పూర్తి చేసి,ఎంఎ తెలుగు విద్యార్థినిగా ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నారు.సామాజిక స్పృహ కవిత్వం ప్రవాదంలో దిట్ట.సాహిత్య మక్కువ తో పాటు జానపద నృత్యంలో జానపద గేయాలు పాడడంలో దిట్ట.తెలంగాణ సంస్కృతిని (తప్పెట) డప్పు దరువు తెలంగాణ గుండె శబ్దానికి గుండె నాద శబ్దం కనకనమోగే మృదంగం నాట్యం ఆడుతూ మయూరిలా ఢిల్లీ పరేడ్ గ్రౌండ్లో అలరించింది. గ్రామస్తులతో తోటి విద్యార్థులతో జ్యోతి ప్రశంసలు అందుకుంటున్నారు.

## గణతంత్ర దినోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

**● జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ● ఐదు ప్లాటోన్లతో అద్భుతంగా పరేడ్ ఏర్పాటు**


పోలీస్ కవాతును పరిశీలిస్తున్న ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, జనవరి25 ప్రభాతవార్త:** జనవరి 26, 75వ గణతంత్ర దినోత్సవానికి నారాయణపేట జిల్లా పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సిద్ధమవుతోంది. భారతదేశానికి రాజ్యాంగం అమలు సందర్భంగా నిర్వహించుకునే అతిపెద్ద పండగ గణతంత్ర దినోత్సవమని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పేర్కొన్నారు. 2024 సంవత్సరం నారాయణపేట జిల్లాలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఐదు ప్లాటూన్‌లతో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ శేఖర్‌బాబు సారథ్యంలో అద్భుతంగా స్పెషల్ పార్టీ, ఏఆర్ సిబ్బంది, హోమ్‌గార్డ్స్, ఎన్‌సిసి విద్యార్థులతో పరేడ్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయుధ పోలీసుల వాతును స్వయంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ హెడ్ క్వార్టర్స్ ముఖద్వారం నుండి మైదానం వరకు ఇరువైపులా రంగు రంగుల జెండాలతో ముస్తాబు చేయాలని, పరేడ్ మైదానంలో పరిశుభ్రతతో సుందరంగా తీర్చిదిద్దాలనిఅధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీనాగేంద్రుడు, ఆర్ఐశేఖర్‌బాబు, ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి


సీనియర్ సిటిజన్స్‌ను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

**ఉప్పునుంతల, జనవరి 25 ప్రభాతవార్త:** ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ తబితారాణి సూచించారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో మానవహారం చేశారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతల హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, వెల్టూరు కాంప్లెక్స్ హెచ్ఎం రవిశేఖర్, కంసాన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. మండలంలోని సీనియర్ సిటిజన్స్‌ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సరస్వతి, ఆర్ఐలు రాజేశ్వర్‌రెడ్డి, సుజాత, జూనియర్ అసిస్టెంట్ అబ్రహార్, సీనియర్ సిటిజన్స్ మాజీ జడ్పీటిసి మారం నిరంజన్‌రెడ్డి, బిసి సెల్ జిల్లా నాయకులు, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షుడు నిరంజన్, కాల్వ గోవర్ధన్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది శంకర్, ఈశ్వర్, రమణ్మ, స్వప్న, సిరియాల తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన ర్యాలీ


ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**చిన్నంబావి, జనవరి 25 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ ఇక్బాల్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించి అనంతరం తహసిల్దార్ ఇక్బాల్ మాట్లాడుతూ దేశంలో ఎన్నికల సంఘాన్ని జనవరి 25, 1950లో స్థాపించారని, జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జనవరి 25న ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, జాతీయ ఓటర్ల దినోత్సవం ఉద్దేశ్యం దేశంలోని పౌరులకు ఓటుపట్ల అవగాహన కల్పించి ఓటుహక్కును వినియోగించుకునేలా చేయడం ముఖ్య ఉద్దేశమని, జాతీయ ఓటర్ల దినోత్సవం దేశంలోని పౌరులను ఎన్నికల ప్రక్రియలోపాల్గొనేలా ప్రోత్సహిస్తుందన్నారు. ఇప్పటికీ ఓటరు గుర్తింపు లేని వ్యక్తులకు కూడా జాతీయ ఓటరు దినోత్సవం ద్వారా అవగాహన కల్పిస్తున్నామని, ఓటుహక్కు గురించి మండల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాములు,రికార్డు అసిస్టెంట్ రామకృష్ణ, రెవెన్యూఉద్యోగులు,పంచాయతీ కార్యదర్శులు,మండల ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడలు సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేస్తాయి


టాస్‌వేసి క్రీడలు ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

**ఉప్పునుంతల, జనవరి25 ప్రభాతవార్త:** క్రీడలు, దేహదారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని పాఠశాల హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. గురువారం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడలతో దేహదారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి తోడ్పడి, విద్యార్థులలో నైతికత, ఆకాంభావం పెంపొందింపజేస్తాయని అన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు నేడు 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బహుమతులు ప్రధాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని క్రీడల నిర్వాహకులు తెలిపారు. క్రీడలు పిఈటి పర్వతాలు పర్యవేక్షణలో జరుగగా పాఠశాల ఉపాధ్యాయులు సహకారం అందించారు. క్రీడాకారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా కార్యక్రమాలు

**గోపాలపేట,జనవరి 25,ప్రభాతవార్త :** మండలంలోని ఏదుట్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు.రిపబ్లిక్ డే సందర్భంగా మన గ్రోమోర్ కంపెనీ తరపు నుంచి ఏదుట్ల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు మన గ్రోమోర్ తరపున బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా మన గ్రోమోర్ కంపెనీ మార్కెంటింగ్ మేనేజర్ చంద్రశేఖర్,ఏరియా స్టోర్ మేనేజర్ రవి,కంట్రోలర్ రమేష్,సాయి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బూత్ లెవల్ శిక్షణకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**ఉప్పునుంతల, జనవరి 25 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే బూత్ లెవల్ శిక్షణకు మండలం నుంచి తరలి వెళ్లినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలం నుంచి 34 మంది ఏజెంట్లను శిక్షణకు ఎంపిక చేసి పంపినట్లు ఆయన తెలిపారు. ఏజెంట్లకు ఇచ్చే శిక్షణకు ఆయా గ్రామాలలో క్రియాశీలకంగా పని చేస్తున్న సమర్థవంతమైన కార్యకర్తలను పంపించాలని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సూచనల మేరకు వాహనాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బయలదేరి వెళ్లారు. రాబోయే రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా ముగించుకుని బూత్ స్థాయిలో పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను అమలు చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వివరించారు.

**ఇటిక్యాల జనవరి25 ప్రభాతవార్త:** హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో గురువారం జరిగే రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ సమావేశానికి అలంపూర్ నియోజకవర్గంలో నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు తనగల సీతారామరెడ్డి, ఎర్రవల్లి ఎంపిటిసి నీలిలక్ష్మి శ్రీనివాసులు, సర్పంచుమధు నాయుడు,మండల పార్టీఅధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, నాయకులు రుక్మా నందరెడ్డి, యువరాజు, బలరాముడు, జమ్మన్న, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లారు.



## శంకర సముద్ర రిజర్వాయర్‌ను పరిశీలించిన అధికారులు

**కొత్తకోట,జనవరి 25,ప్రభాతవార్త:** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామ శంకర సముద్ర రిజర్వాయర్ ను గురువారం ఇరిగేషన్ ఎస్సితో పాటు అధికార బృందంపరిశీలించారు.కొత్తకోటపట్టణ త్రాగునీటి సమస్యను ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి పట్టణ శ్రేయస్సు ను కొత్తకోట పట్టణ త్రాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని ఇరిగేషన్ ఎస్ ఈ సత్యశిలారెడ్డికి లెటర్ ద్వారా పంపించారు.ఈ సందర్భంగా అధికారులు శంకర సముద్రం రిజర్వాయర్ ను ఇరిగేషన్ ఎస్ ఈ పరిశీలించి పట్టణానికి రెండు రోజులు త్రాగునీటి కోసం పాలెం సంపు వేలుకు నీటిని విడుదల చేస్తామని తెలియ జేశారు.త్రాగునీటి సమస్యపై వెంబడి స్పందించినందువల్ల ఎమ్మెల్యే జి మధు సూదన్‌రెడ్డికి కొత్తకోటపట్టణ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు జితేంద్ర నాథ్‌రెడ్డి,విశ్వేశ్వర్,కృష్ణారెడ్డి, ప్రశాంత్, బోయ జ్,మిషేక్, వేముల శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి,సుభాష్ పాల్గొన్నారు.

## గువ్వల బాలరాజుకు ఎంపీ టికెట్ కేటాయించాలి

**-భైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్లకుమార్**



**వెల్దండ, జనవరి 25 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని భైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్లకుమార్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్‌ను కోరారు. గురువారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కేసీఆర్ సహకారంతో పార్టీకి, జిల్లాకు ఎంతో సేవా చేశారని, గువ్వల బాలరాజుకు టికెట్ ఇస్తే విజయం సాధించడం ఖాయమని, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, అభివృద్ధి పనులు అంతే వేగంగా పూర్తయ్యాయన్నారు. పార్లమెంట్ స్థానానికి గువ్వల బాలరాజుకు టికెట్ కేటాయించాలన్నారు.

## పురోహితుల ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే


ఎమ్మెల్యేకు ఆశీర్వాదం అందిస్తున్న పురోహితులు

**కల్వకుర్తి, జనవరి25ప్రభాతవార్త:** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని చారకొండ మండలంలోని శిర్సనగండ్లలోని శ్రీ సీతారామచంద్రులస్వామి దేవాలయ పురోహితులు గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు ఆలయ పురోహితులు ఆశీర్వాదం అందించి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో పురోహితులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ బూత్ కన్వీనర్ల సమావేశానికి తరలిన పార్టీ నాయకులు


వాహనశ్రేణిని ప్రారంభిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 25 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ల సమావేశానికి మండలంలోని సమన్వయ కర్తలు బయలుదేరే వాహనశ్రేణిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడి వలె పని చేసి రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, పుల్లయ్య, ఎర్ర శ్రీను, ముదిగొండ రమేష్, శంకర్‌నాయక్, కొమ్ము అంజయ్య, జగన్,చంద్రశేఖర్,నాగర్జునగౌడ్, పర్వతాలు, రమాకాంత్‌రెడ్డి, కాడూరాం నాయక్, పత్యానాయక్, రమేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ మురళిగౌడ్

**శ్రీరంగాపురం మండలం,జనవరి25,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ మురళి గౌడ్ ప్రజలకు అవగాహన కల్పించి,ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశం 1947 లో స్వాతంత్రం పొందింది.మూడేళ్ల తర్వాత,అంటే 1950 జనవరి 26న దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చింది.దేశంలో ఎన్నికల సంఘాన్ని జనవరి 25,1950 లో స్థాపించారు. దీంతో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడానికి జనవరి 25న ఎంచుకున్నారు.అప్పటి నుంచి ప్రతి సంవత్సరం జనవరి 25న దేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు.జాతీయ ఓటర్ల దినోత్సవారం ఉద్దేశ్యం దేశంలోని పౌరులకు ఓటు పట్ల అవగాహన కల్పించడం,వారు ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం,జాతీయ ఓటర్ల దినోత్సవం దేశంలోని పౌరులను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహిస్తుంది.ఇప్పటికీ ఓటరు గుర్తింపు లేని వ్యక్తులకు కూడా జాతీయ ఓటరు దినోత్సవం ద్వారా అవగాహన కల్పిస్తున్నమని,ఓటు హక్కు గురించి మండల ప్రజలకు అవగాహప కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాధాకృష్ణ,రికార్డ్ అసిస్టెంట్ రాములు,ఉప సర్పంచ్ చీర్ల శివసాగర్,వార్డు మెంబర్ చంద్రశేఖర్,మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కొప్పు సాలమ్మ



**వెల్దండ, జనవరి 25 ప్రభాతవార్త:** మండలంలోని లింగారెడ్డివల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కొప్పు సాలమ్మ రాష్ట్ర పంచా యతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ సమస్యలపై మంత్రికి వివరించి వినతి పత్రం అందించినట్లు తెలిపారు.

# గ్రామ పంచాయతీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

● జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి ● ఎమ్మెల్యే చేతుల మీదుగా గుండెడ్‌లో ఆరోగ్య ఉపకేంద్రం, చింతకుంట తండా గ్రామ పంచాయతీలు ప్రారంభం

**బాలానగర్, జనవరి25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు తండాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, గ్రామ పంచాయతీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం, దేశం బాగుపడతాయని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు బాలానగర్ మండల పరిధిలోని గుండేడు గ్రామ పంచాయతీలో ఆరోగ్య ఉపకేంద్రం, చింతకుంట తండా గ్రామ పంచాయతీలో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే గ్రామాలలో నిర్మించిన పల్లె ప్రకృతివనం, క్రీడా మైదానం, స్మశాన వాటిక తదితర కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకటవ తేదీ ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి తండాలలో, గ్రామాలలో తప్పకుండా బెల్టు షాపులను బంద్ చేయించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బెల్టు షాపులు బంద్ చేయించడం ద్వారా అనేక రకాలుగా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్‌నాయక్, పార్టీ మాజీ అధ్యక్షుడు ఆది రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి (కెఎస్‌ఆర్) కేతిరెడ్డిపల్లి సర్పంచ్ రాంరెడ్డి, ఎంపిటిసి స్నేహలత నాగేందర్‌నాయక్, నర్సింగ్ నాయక్, నందమోని దత్తాత్రేయ, నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువనాయకులు రాజునాయక్, రవిందర్ నాయక్, దశరథ్ నాయక్, గోపాల్‌నాయక్, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఓటు వజ్రాయుధం లాంటిది

**చిన్నచింతకుంట,జనవరి 25 ప్రభాతవార్త:** ఓటు వజ్రా యుధం లాంటిదని దానిని సక్రమంగా వినియోగిస్తే సత్ఫలితాలు ఇస్తుందని ఆర్‌ఓ నటరాజ్ తెలిపారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కృష్ణయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికల్లో సమర్థ ప్రజాప్రతినిధిని ఎన్నుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. ఓటు వేసేందుకు చాలా మంది ముందుకు రావడం లేదని ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటును వినియోగించు కున్నప్పుడే ఓటు విలువ తెలుస్తుందన్నారు.అలా కాకుండా ఓటును అమ్ము కోవడం చట్టరీత్యా నేరమని ఆయన తెలిపారు. అంతకు ముందు తహసి ల్దార్ కార్యాలయంలో ఓటరుగా నమోదు చేసుకున్న వారి పత్రాలను పరిశీ లించారు. ఇప్పటివరకు 450 మంది నూతన ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఫిబ్రవరి రెండు వరకు ఓటరుగా నమోదు చేసుకుని అవకాశం ఉందని అప్పటివరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## కనుల పండుగ శ్రీతిమ్మప్ప స్వామి కళ్యాణం

**మల్దకల్, జనవరి25 ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. మాజీ ఎంపీపీ తాటికుంట మధుసూదన్‌రెడ్డి విజయలక్ష్మి దంపతులుఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మధుసూదనాచారి, భీమ్ సేన చారి, రవి అధ్వర్యంలో వేదమంత్రాలు కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా దాతలకు స్వామి వారి శేష వస్త్రంతో ఆలయ చర్మన్ ప్రహల్లాద రావు సన్మానం చేశారు.

**స్వామి వారికి వెండి బహుకరణ;** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామికి అయిజ మండలం జడదొడ్డి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి పరిమళ దంపతులు స్వామివారికి వెండితో తయారు చేయించిన 10 తులాల అర్ధ కిరీటం బహుకరించారు. ఈ సందర్భంగా వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు శర్మ, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కదిలిన యంత్రాంగం

వెల్కిచర్లలో ట్రాన్స్‌ఫార్మర్‌కు డబ్బులు డిమాండ్

వార్తా కథనానికి స్పందన

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి25 ప్రభాతవార్త:** భూత్పూర్ మండలంలోని వెల్కిచర్ల గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ బిగించడానికి కాంట్రాక్టర్ వెంకటమ్మ ఏఈ డబ్బులు డిమాండ్ చేసిన ఘటనలో విచారణ కొనసాగింది. ఈ మేరకు ఇంఛార్జి సూపరింటెండెంట్ ఇంజనీర్ ప్రభాకర్ స్పందిస్తూ వెంకటమ్మ లైసెన్స్ నో బ్లాక్‌లిస్టులో పెట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా ఇప్పటికే కేటాయించిన 12 రకాల పనులకు సంబంధించిన మెటీరియల్‌ను రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఏఈ మీద విజిలెన్స్ ఎస్పై మదన్మోహన్ విచారణ రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసిటిట్లు ఎస్సీ తెలిపారు.

## గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలను ఉంచుతాం : జిల్లా అదనపు కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,జనవరి25 ప్రభాతవార్త:** రాబోయే పోటీ పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు గ్రంథాలయంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ చాంబర్‌లో గ్రంథాలయ కమిటి మెంబర్లతో ఏర్పాటు చేసిన సమా వేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగే పోటీ పరీక్షలకు గ్రంథా లయానికి అవసరమయ్యే అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇంతకు ముం దు వచ్చి బడ్జెట్ ఎంత వచ్చింది, ఎంత ఖర్చు అయినది, ఎంత మిగిలి ఉన్నది, ఇంకా ఎంత కావలసి ఉన్నదని మొత్తం వివరాలు సమర్పించాలని గ్రంథాలయ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిపిఓ శ్యాంసుందర్, అంపయ్య, సుమాన్, ఆంజనేయులు, డిపిఆర్‌ఓ చెన్నమ్మ, కమిటి మెంబర్లు ఉన్నారు.

## గణతంత్ర ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,జనవరి 25 ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం పరేడ్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. త్రాగునీరు, వైద్య సదుపాయం, టాయిలెట్స్, ఇతర వసతులు ఏర్పాటు చేయాలన్నారు. బారికేడ్లు, వివిపిల వసతులు, పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, ఆర్డీఓ చంద్రకళ, ఎఓ వీరభద్రప్ప, డిసిఓ రేవతి, డిఆర్‌డిఏ ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఆర్‌అండ్‌బి ప్రగతి, విమల, డిపిఆర్‌ఓ చెన్నమ్మ, తహసిల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వంశీచంద్‌రెడ్డి ఓటమి భయంతోనే డికె అరుణపై ఆరోపణలు : బిజెపి జిల్లా అధ్యక్షుడు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 25 ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకులు వంశీచంద్‌రెడ్డి మాజీ మంత్రి, జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణపై ఆరోపణలు చేయడాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. 2018 ఎన్నికల్లో ఎందుకు గుర్తుకు రాలేదని ఐదేళ్ల గడిచిన తర్వాత మాజీ మంత్రి డికె అరుణపైఇప్పుడు ఆరోపణలుచేయడం వంశీచంద్‌కు తగదని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు వంశీ చంద్‌రెడ్డి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఆయన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని ఈ వ్యాఖ్యలు వంశీచందర్ దిగజారుడు తనానికి నిదర్శనమని తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక డైట్

**బిజినేపల్లి,జనవరి25 ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వార్షిక పరీక్షల కోసం ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ మెనూ ద్వారా డ్రైఫ్రూట్స్ అందజేస్తున్న ప్రిన్సిపాల్ సుమతి తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం ఇంటర్, పదవ తరగతి చదివే విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించి శారీరక, మానసికంగా దృఢంగా ఉండేందుకు అవసరమైన పౌష్టికాహారంఅందించేందుకు స్పెషల్ డైట్‌అమలు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయుడు విద్యార్థుల సామర్థ్యాల తగిన విధంగా బోధన అధ్యాపకులు ఉన్నారని అన్నారు. రాబోయే వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని ప్రిన్సిపల్ వివరించారు. ఉపాధ్యాయుడు మణిగిల్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓటర్ల దినోత్సవం

**రాజాపూర్,జనవరి25 ప్రభాతవార్త:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో కలిసి మండల అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు గురువారం రాజాపూర్ మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని మీ ఓటు మీహక్కు అంటూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మండల కేంద్రం లోని ముఖ్య కూడలిలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్,ఎంపిడిఓ,జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు, పోలీసులు, అంగన్‌వాడి టీచర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువతతోనే మార్పుసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

డికె అరుణ పేర్కొన్నారు. కేవలం మెప్పుకోసమే అలా మాట్లాడాడని, వంశీ స్థాయిని మరిచి మాట్లాడుతున్నాడని చెప్పారు. ఎక్కడైనా ఓపెన్ మీటింగ్‌లో డబ్బులు డిమాండ్ చేస్తారా అని ప్రశ్నించారు. డబ్బులు తీసుకునే చరిత్ర వంశీదని తనకు తన ఫ్యామిలీకి ఓ చరిత్ర ఉందని స్పష్టం చేశారు. మొన్న మాట్లాడిన కాంగ్రెస్ నాయకులందరూ రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధంగా ఉంటే తాను గుడిలో ప్రమాణం చేస్తానని సవాల్ విసిరారు. సూట్ కేసులు తీసుకుని టికెట్ వదులుకోవడం వాళ్లకు అలవాటని ఆరోపించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి, యువనేత మిథున్‌రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మహిళామోర్చా జిల్లాప్రధాన కార్యదర్శిసాహితీరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# ఓటుహక్కును వినియోగించుకోవాలి

● అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 25 ప్రభాతవార్త :** ఓటుహక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలనిరెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకుని ఓటుద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఆయన కోరారు. గురువారం మహబూబ్‌నగర్ స్టేడియం గ్రౌండ్ వద్ద 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు అవగాహనకై నిర్వహించిన ర్యాలీని అదనపు కలెక్టర్‌లు ఎస్.మోహన్‌రావు, స్థానిక సంస్థలు, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ స్టేడియం గ్రౌండ్ నుండి ప్రారంభమై బస్టాండ్ మీదుగా తెలంగాణ చౌరస్తాను చుట్టి ఎన్టీఆర్ కాలేజీ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థలు అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో యువజన సంక్షేమ అధికారి శ్రీనివాసులు, అర్బన్ తహసిల్దార్ రాధాకృష్ణ, డిప్యూటి తహసిల్దార్ రాజగోపాల్, ఎంఎస్ కళాశాల లెక్చరర్ విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజాస్వామ్యంలో ఓటు విలువైంది

**ఇటిక్యాల జనవరి 25 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు చాలా విలువైనదని 18 ఏళ్ల నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తాహసిల్దార్ నరేందర్ పిలుపునిచ్చారు. గురువారం 14వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఇటిక్యాల మండల కేంద్రంలో ప్రభుత్వపాఠశాల విద్యార్థులతో కలిసి తాసిల్దార్ నరేందర్ సిబ్బంది ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి పాఠశాల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ ఓటు హక్కు ప్రాధాన్యత పై తాహసిల్దార్ నరేందర్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భారతదేశ పౌరుడైన నేను ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛ యూత్ నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడుతామని మతం, జాతి, ప్రాంతం, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నామని అధికారులు గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. అదే విధంగా జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని తాహసిల్దార్ కార్యాలయం ముందు కూడా అధికారులు అందరూ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నరేందర్, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐ భీమ్‌సేన్ రావు, తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, బిఎల్‌ఓలు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.


జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న తాహసీల్దార్ సిబ్బంది

## మంత్రి భట్టి విక్రమార్కను కలిసిన మాజీ ఎంపి

**ఇటిక్యాల, జనవరి 25 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కను గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాజీ ఎంపి మంద జగన్నాథం మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా అలంపూర్ నియోజకవర్గ అభి వృద్ధిపై చర్చించారు. ఇదే సందర్భంగా త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని ఇదే పార్లమెంట్ నుండి తాను నాలుగుసార్లు ఎంపిగా ఎన్నికయ్యానని కాంగ్రెస్ పార్టీ తనకు ఎంపిగా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చిందని మాజీ ఎంపి మంద జగన్నాథం మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకుపోగా పార్టీ దృష్టికి తీసుకుపోయి అవకాశం కల్పించేలా చూస్తామని సానుకూలంగా స్పందించినట్లు మాజీ ఎంపి మంద జగన్నాథం తెలిపారు.



## పాఠశాలకు బెంచిలు వితరణ



**వనపర్తి టౌన్,జనవరి 25,ప్రభాతవార్త:** స్థానిక వనపర్తి బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులైన ఎం.రవి ప్రకాష్ రెడ్డి (1977.78 ఎస్ఎస్‌సి బ్యాచ్) యుఎస్ఏ నుండి లక్ష రూపాయల విలువైన 25 డ్యూయల్ డెస్కులు మరియు సింగపూర్ నుండి శ్రీ గిరీష్ కుమార్ (1977.78 ఎస్ఎస్‌సి బ్యాచ్)లక్ష రూపాయల విలువైన 25 డ్యుయల్ డెస్కులు,విద్యార్థులు కూర్చోవడానికి పాఠ శాలకు వితరణ చేయడం జరిగింది.వీటిని స్థానిక వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా పాఠశాలకు అందజేయడం జరిగింది .వీరి దాతత్వాన్ని ఎమ్మెల్యే కొనియదారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదే పాఠశాల పూర్వ విద్యార్థి కావడం గర్వకారణం అని,పాఠశాల అభివృద్ధిలో తన వందు సహకారం అందిస్తానని తెలియజేసారు.ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చా రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తారాబాయి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలతో పాటు మంచి పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

● అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి,జనవరి 25, ప్రభాతవార్త:** పాఠశాలకు ,నిరుద్యోగులకు గ్రంథాల యాల్లో మౌలిక సదుపాయాలతో పాటు మంచి పుస్తకాలు అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ సూచించారు. 2024,2025 ఆర్థిక సంవత్సరానికి రూ.1,57, 05,226 అంచనా బడ్జెట్ ను జిల్లా గ్రంథాలయ కమిటీ ఆమోదించింది.గురువారం మధ్యాహ్నం ఐ.డి.ఓ.సి లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన గ్రంథాలయ సంస్థ కమిటీ సమావేశమై 2024,2025 ఆర్థిక సంవత్సరానికి రూ.1,57,05,226ల అంచనా తో బడ్జెట్ ను ఆమోదించారు.2023,2024 ఆర్థిక సంవత్సరంలో 75 లక్షలకు అంచనా బడ్జెట్ కు ఆమోదం పొందగా సుమారు కోటి రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు.ఈ సంవత్సరం కొత్తగా 8 పబ్లిక్ రీడింగ్ రూమ్ లను గ్రంథాలయాలు లేని మండలాల్లో ప్రారంభించాలని అదనపు కలెక్టర్ సూచించి ఆమోదింపచేసారు.ఈ బడ్జెట్ సమావేశంలో గత సంవత్సరం ఖర్చి చేసిన నిధులతోపాటు ఈ ఆర్థికసంవత్సరంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ఖర్చులపై చర్చించారు.కమిటీ సభ్యులు డి.పి.ఓ సురేష్, డి.పి.ఆర్.ఓసీతారామ్, అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ సెక్రెటరీ మనోజ్ పాల్గొన్నారు.



## రైలు కింద పడి యువకుడు మృతి

**అలంపూర్,జనవరి 25,ప్రభాతవార్త:** రైలు కింద పడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిధిలోని జోగులాంబ రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది అందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామానికి చెందిన విష్ణు 18 అనే యువకుడు గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే విజేయుడు,రైల్వే పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.రైల్వే పోలీసులు దర్యాప్తు చేపట్టారు.విష్ణు మృతితో పుల్లూరు లో విషాద ఛాయలు నెలకొన్నాయి.ఆత్మహత్మ చేసుకోవడంతో విష్ణు తల్లిదండ్రుల రోధనలు అందరినీ కంటతడి పెట్టించింది.మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే విజేయుడు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రోడ్డుపై సీట్ బెల్టు, హెల్మెట్ ధరించి ప్రయాణించాలి

**ఇటీక్యాల,జవనరి 25,ప్రభాతవార్త:** రోడ్డు భద్రతా వారోత్సవాల జనవరి 15 నుండి ఫిబ్రవరి 14 వరకు సందర్భంగా జిల్లా ఎస్పీ రితి రాజ్,ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఇటీక్యాల ఎస్పై అశోక్ బాబు అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా గురువారం హెల్మెట్,సీట్ బెల్ట్,షీట్ బెల్ట్ ధరించిన వారిని అభినందిస్తూ రేపటి నుండి రోడ్డు భద్రతా నియమాలను పాటించకుండా హెల్మెట్,సీట్ బెల్ట్ దరించకపోవడం,మొబైల్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయటం,మైనర్ డ్రైవింగ్ చేయడం,ఓవర్ స్పీడ్,రాస్ డ్రైవింగ్ చేసేవారికి జరిమానాలు విధించడంతో పాటు జరిమానాలు చెల్లించేవిధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్పై అన్నారు.

**హెల్మెట్,షీట్ బెల్ట్ ధరించిన వారికీ పూలతో అభినందనలు:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగ ఎస్పై నరేష్ తమ పరిధిలోని రోడ్ల పై వెళ్లే వాహనదారులు వారి భద్రతా కోసం రోడ్డు భద్రతా నియమాలన పాటిస్తూ హెల్మెట్,షీట్ బెల్ట్ ధరించిన వాహన దారులకు పుష్పాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రతి వాహన దారుడు ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,బయటకు వెళ్ళిన తన కోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటరన్న విషయాన్ని వాహన దారులు గుర్తించాలని,అనుకొని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కావున వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అందులో హెల్మెట్,షీట్ బెల్ట్ తప్పని సరి ధరించాలని, అతి వేగం,ర్యాస్ డ్రైవింగ్,మద్యం త్రాగి డ్రైవింగ్ చేయటం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయటం వంటివి చేయవద్దని పోలీస్ అధికారులు వాహనదారులకు సూచించారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్

**కొత్తకోట,జనవరి 25,ప్రభాతవార్త:** నేటి బాలలే రేపటి పౌరులు అని జడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు.జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు ఎంపీపీ గుంత మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆట పోటీలలో గెలిచిన 18 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ గుంత మౌనిక మాట్లాడుతూ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ గుంత మౌనిక మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలో రాణించాలని పిలుపునిచ్చారు.విద్యార్థులకు ఏ రంగంలో ఆసక్తి ఉంటే ఆ రంగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుకేసిని విశ్వేశ్వర్,సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సుజాత అద్వానీ శీను,మార్కెట్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి కృష్ణగౌడ్,మాజీ మార్కెట్ చైర్మన్ భీమ్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ సంజీవులు,ప్రధానోపాధ్యాయులు నిర్మల, ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు నరసింహ,కృష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**బాలానగర్, జనవరి 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చింతకుంట తండా సర్పంచ్ రేణుక భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో అట్టహాసంగా ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించారు. వచ్చిన అతిథులకు ప్రతిఒక్కరికి శాలువా పూలదండ వేసి సత్కరించారు. అలాగే ఎంపిడిఓ, పంచాయతీ ఏఈ ఇతర అధికారులను సైతం ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డిని సర్పంచ్ రేణుక భాస్కర్ నాయక్ శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మండల ఎంపి డిఓ, పంచాయతీరాజ్ ఏఈ అధికారులతో కలసి సర్పంచ్ రేణుక భాస్కర్ పల్లె ప్రకృతివనం,ఎర్రకుంట తండా, పల్లె ప్రకృతి వనాన్ని, క్రీడమైదానం, క్రిమిటోరియం, స్మశాన వాటిక తదితర ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, పార్టీ మాజీఅధ్యక్షుడు ఆది రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి (కెఎస్‌ఆర్), కేతిరెడ్డిపల్లి సర్పంచ్ రామ్‌రెడ్డి, ఎంపిటిసి స్నేహలత నాగేందర్‌నాయక్, నర్సింగ్‌నాయక్,నందమోని దత్తాత్రేయ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాజునాయక్,రవిందర్‌నాయక్, దశరథ్‌నాయక్, గోపాల్ నాయక్, ఉపసర్పంచ్‌లు,వార్డుసభ్యులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ


మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

**అడ్డాకుల, జనవరి25 ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలంపల్లి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు మురళిస్వామి తండ్రి కొత్త రాఘవరెడ్డి అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం వారి స్వగృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు ఓదార్చి మనోధైర్యం కల్పించారు. వీరితోపాటు మండల జడ్పీటిసి నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ సుజాత ప్రతాప్‌రెడ్డి, ఎంపిటిసి అనిత సుధాకర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, కెవిఎన్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కొండన్న యాదవ్, మండలకో ఆప్షన్‌ఖాజాగోరి, సీనియర్‌నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, మహేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జహంగీర్ పీర్ల దర్గాను దర్శించుకున్న జడ్పీటిసి



**అడ్డాకుల, జనవరి25 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం పెద్ద మునగాల్‌చేడ్ గ్రామ శివారులో ప్రతి సంవత్సరం నిర్వహించే జహంగీర్‌పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలలో గురువారం జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఉర్సు ఉత్సవాల నిర్వాహక కమిటి సభ్యులు శాలువాతో సత్కరించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హజ్రత్ బాబా సీనియర్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ ఖాజా గోరి, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, ఎం.రాజు, ఎం. వెంకటేష్ సాగర్, బొడ్డు రమేష్, మహేష్‌యాదవ్, రవిబాబు, రాజేష్, వెంకట్‌సాగర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులు కోసం నీటి వసతి ఏర్పాటు



**వనపర్తి టౌన్,జనవరి 25,ప్రభాతవార్త:** చిట్యాలలోని తూర్పు తాండ గ్రామ పంచాయతీలలో శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయ సౌకర్యం కోసం మరియు గ్రామ ప్రజల నీటి వసతి కోసం తన సొంత ఖర్చులతో బోర్ వేయించిన వనపర్తి జిల్లా యువనాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్.ఈ కార్యక్రమంలో తూర్పు తాండా యువనాయకుడు తిరుపతి, లక్ష్మి నారాయణ,తాండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,సీనియర్ నాయకుడు హన్మంతు,గోపాల్,బాలు,ఠకుర్,లింబ్యా,లోక్యా,టిక్యా,రమేష్ తండా యూత్ రాయుడు,వెంకటేష్,అరుణ్ బాల,శివ,రాజ, కురుమూర్తి,శ్రీకాంత్,రవి, నరేష్,శ్రీను,బంజారా క్రికెట్ అసోసియేషన్‌రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ నాయక్ మరియు టీమ్ ఎస్‌పివై సభ్యులు వినోద్ కుమార్,సురేష్ నాయుడు, నిఖిల్,సాయికిరణ్,చిట్యాలయువ నాయకులులక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం

**మల్దకల్, జనవరి25 ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం జనవరి 25 న పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం ర్యాలీ ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.రమేష్ లింగం మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును నిజాయితీతో నిస్వార్థంగా వినియోగించుకుని ప్రజాస్వామ్యంలో భాగం కావాలని సూచించారు. ఈ సందర్భంగా నిజాయితీ గల నాయకుని ఎన్నుకున్నప్పుడు మనకు ప్రశ్నించే తత్వం వస్తుందని ప్రజల సమస్యలపై నిలదీయవచ్చునని సూచించారు. అదే విధంగా ప్రజలకు విద్యార్థులు ప్రజాస్వామ్యానికి ప్రచార కర్తలుగా ఉంటూ ఓటు విలువ తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా మల్దకల్ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఓటు హక్కు గల విలువలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామాంజనేయులు గౌడ్, నరసింహులు, అధ్యాపకులు గోవర్దన్ శెట్టి, భాగ్యలక్ష్మి, దేవసేనారెడ్డి, శ్రీనాథ్, జయరాములు, రవి ప్రకాష్ శెట్టి, ఇఫ్తికర్ మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.